
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## సొరంగం

ఒక జపాన్ సంస్థ ఒక సొరంగనిర్మాణానికిగాను వివిధ సంస్థలనుండి టెండర్లు ఆహ్వానించింది. అయితే ఆ దాఖలు చేయబడిన టెండరు కొటేషన్లలో ఒకటి అతి తక్కువ సొమ్ముతో (మిగతా కొటేషన్ దార్ల కొటేషన్‌లకి ఏమాత్రమూ దగ్గరలో లేని) సమర్పించబడింది. ఆశ్చర్యముతో ఆ సంస్థ యాజమాన్యం ఆ కొటేషన్‌ను సమర్పించిన వ్యక్తులను ఆహ్వానించారు. ఆతృతతో ఆ సంస్థ యాజమాన్యము కొటేషన్‌దారులను ఈ నిర్మాణమును అంత తక్కువ ఖర్చుతో పూర్తిచేయడం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించగా

**మొదటివ్యక్తి** : మేము సొరంగనిర్మాణం చెరొక దిశనుండి మొదలుపెట్టి నిర్మించి చెయ్యడము వలన త్వరగాను, తక్కువ ఖర్చుతో అవుతుంది.

**యాజమాన్యం** : సొరంగము రెండు ప్రక్కలనుండి నిర్మించడము మొదలుపెడితే, అవి ఒకేచోట కలుస్తాయని నమ్మకమేమిటి?

**ఇద్దరు వ్యక్తులు** : (ఏక కంఠంతో) అవి ఒకచోట కలిస్తే మంచిదే. లేకపోతే రెండు సొరంగాలు అదే ఖర్చుకు అవుతాయి.

**యాజమాన్యం** :

## సంతకం

**మొదటి వ్యక్తి** : నాకు భయమేస్తోందిరా! నేను వాళ్ళావిడకి దూరంగా ఉండపోతే కాల్చేస్తానని ఎవడో నాకు ఉత్తరం రాసాడు.

**రెండవ వ్యక్తి** : సరే! ఆవిడకి దూరంగా ఉంటే సరి.

**మొదటి వ్యక్తి** : అవును. కానీ అతడు ఉత్తరంలో సంతకం చేయలేదు.

**రెండవ వ్యక్తి** :

*రోజుకొక్కసారైనా చిరునవ్వు చిందించని వారి కంటే కటిక పేద ఈ ప్రపంచములో ఉండడు.*

## నేను కప్పనా?

ఓ కుటుంబములో అక్కాచెల్లెళ్ళు పడుకున్నారు. మధ్య రాత్రిలో చెల్లెలు చలికి మేలుకొని, దుప్పటిని కప్పుకోడానికి ప్రయత్నిస్తూ, లేవడానికి బద్ధకిస్తూ చేస్తున్న అలికిడికి అక్క మేల్కొంది. చెల్లెలిని గమనించిన అక్క, చెల్లెలికి సహాయము చేయాలనే ఉద్దేశ్యంతో - "నేను కప్పనా?" అని అడిగింది. "ఇంత అర్ధరాత్రిపూట నీకెందుకా సందేహం వచ్చింది? కళ్ళు మూసుకుని పడుకోవే తల్లీ!" అంది ఆవులిస్తూ.

## తలనొప్పి!

ఓ తల్లి పిల్లల సంభాషణ.

**పిల్లడు** : అమ్మా! కడుపునొప్పి.

**తల్లి** : మరి అన్నం తినలేదుకదరా నాన్న. కడుపు ఖాళీగా ఉంది. అందుకే కడుపునొప్పి వచ్చింది.

**పిల్లడు** : అమ్మా! ఇప్పుడు నాకు తెలిసిందే. నీకు ఎప్పుడూ ఎందుకు తలనొప్పి ఉంటుందో!

**తల్లి** :

ఇద్దరు స్నేహితులు మొదటిసారిగా రైలు ప్రయాణం చేస్తున్నారు. వారు ప్రయాణంలో తినడానికి కొన్ని అరటిపళ్ళు తెచ్చుకున్నారు. వారు అరటిపండు ఒలుచుకునే సమయానికి రైలు ఒక సొరంగం లోనికి ప్రవేశించింది.

**మొదటి వ్యక్తి** : నీవు అరటిపండు తిన్నావా?

**రెండవ వ్యక్తి** : లేదు. ఏం?

**మొదటి వ్యక్తి** : అయితే దానిని ముట్టుకోకు. నేను ఒక చిన్న ముక్క కొరికాను. గుడ్డివాడినైపోయాను.

**రెండవ వ్యక్తి** :

## బోస్టన్ టీ పార్టీ

**టీచర్** : రాముా! బోస్టన్ టీ పార్టీ సమయములో వారు ఏమిచేసారో చెప్పగలవా?

**రాముా** : నాకు తెలియదు. నన్ను ఆ పార్టీకి ఆహ్వానించలేదు.

**టీచర్** :

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*